బాల కౌమార నాడీ అస్ట్రాలాజికల్ బ్యూరో,
37. లింగిశెట్టి వీధి, ఇ. టి. మద్రాసు.
పూర్వకాలమునుండి వంశపారంపర్యముగా వస్తున్న తెలుగు గ్రంథముల నుండి, అద్భుతమైన జ్యోతిషఫలితములు చెప్పబడును. జాతకములు మంచుట మా ప్రత్యేకత.
పండిట్ ఎన్. తంగవేలునాడార్ కుమారుడు త్యాగరాజ నాడార్.

ఆంధ్రపత్రిక.

మద్రాసు రేసులు
1945-46
నవంబరు మీటింగు
1945 నవంబరు 24
శనివారము

The Andhra Patrika, Madras. } Regd. No. 1118. Vol 32. FRIDAY. 16th November, 1945. No. 189. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

316445

"భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలనే సంకల్పం బ్రిటన్‌కు లేదు"

పాలస్టయిన్‌లో జనక్షోభ

ప్రజల క్రోధాగ్నికి సర్కారు కచ్చేరీల దహనజ్వాల

టెల్‌అవీవ్, నవంబరు 14: తెలావివ్ వీధుల్లో యీ రాత్రి ఘోరంగా కాల్పులు జరిగినవి. ఆయుధాలు పట్టించి, మారణ యంత్రాలు దిగించిన కార్లల్లో సిపాయిలు వీధుల్లో పహారాతిరుగుతున్నారు. ప్రతి వారూ ఇళ్లకు వెళ్లి పోవలసిందని సిపాయిలు అందరికీ హెచ్చరించారు. యువకులు ఆవేశభరితులై గుంపులు గుంపులుగా మూగి ఆలెన్బీరోడులో అట్టహాస ఆర్భాటాలు చేశారు. సర్కారు కచ్చేరీపైకి దండెత్తి పోయి నిప్పు ముట్టించారు. ఆ కచ్చేరీ భగ భగ మంటలు కక్కింది. పోలీసుజట్టు ఒకటిరాగా ఖణేల్ ఖణేల్ మని రాళ్లు విసురుగా వచ్చి మొత్తినవి. చుట్టుపక్క వీధుల్లో దొమ్మి జరుగుతూనే ఉంది. ఆ తగలబడుతున్న కచ్చేరీలోగిలి ఇంకా భగ భగా మండిపోతున్నది. ఒక అధికారిసహా జ్యూ పోలీసుభటులు చాలమంది సర్కారు కచ్చేరీల గస్తీలో రాళ్లుకగిలి గాయపడినందున ఆస్పత్రిలో ఉంచవలసివచ్చింది.

వీధుల్లో ప్రజల గుంపులకూ పాలెస్టయిను పోలీసు దళాలకు సంఘర్షణ జరిగింది. అనేకులు చెబుతున్నారు. తెలావివ్ వీధుల్లోంది మిలిటరీలారీలు రివ్వున పోతున్నా రాళ్లదెబ్బలు తప్పలేదు. రాయిటర్సు ఆఫీసుకు పక్కవీధిలో నేనకు చెందిన లారీ ఒకటి వుండగా ఒకమూక అందులో ఎక్కి వెళ్లిపోయారు. మరో వీధిలో బాణాకర్రలు తిప్పుకుంటూ జనం తిరుగుతున్నారు.

సర్కారు కచ్చేరీలు దగ్ధమౌతుండగా ఆర్పివేయాలని వలంటరీ ఫైర్ బ్రిగేడ్ వస్తే ప్రజలు వారిని ఆర్పనివ్వలేదు. పైగా అదేభరంతిలోగిని ఇన్‌కంటాక్స్ ఆఫీసు కిటికీలు ముక్కలు చెక్కలుగా విరగ్గొట్టి తగలబెట్టారు. అక్కడ కాగితాలూ దస్త్రాలు ప్రచండంగా మండిపోయినవి. ఆవైన ప్రజలు లైట్ ఇండస్ట్రీస్ కచేరీలోకి తోసుకుపోయారు. చాలా నష్టంచేశారు. ఆఫీసులో సామాన్లు వీధిలోకి పారేశారు. వాటినీ పరశురామప్రీతి చేశారు.

తెలావివ్‌లోని సుంపులపై సైనికులు తమ ఫిరంగులను నేలబారుగా గురిమాచి పేల్చారు. ఎనమండుగురి కాళ్ళకు సుండు దెబ్బలు తగిలినవి. లైట్ ఇండస్ట్రీస్ భవనంలోని పాలస్టయిన్ పోస్టు పత్రిక ఆఫీసును భగ్నంచేస్తూవుండగా జరిగింది.

హెరాల్డ్ లాస్కీ విస్పష్ట ప్రకటన

లండన్‌లో నెహ్రూ జన్మదినోత్సవం

లండన్, నవంబరు 15: బ్రిటీషు లేబరుపార్టి అధ్యక్షుడు ప్రొఫెసర్ హెరాల్డు లాస్కీ నిన్నటిదినము, ఇండియా- జావా- ఫ్రెంచి ఇండోచైనా దేశాల విషయములో బ్రిటీషు గవర్నమెంటు వైఖరిని విమర్శించినాడు. భారతదేశ స్వాతంత్ర్యము అత్యవసరము అనిన్నీ అనుల్లంఘనీయము అనిన్నీ ప్రకటించినాడు.

అట్లీ గవర్నమెంటును గురించి ప్రొఫెసర్ లాస్కీ వ్యాఖ్యానము చేస్తూ "బ్రిటీషు పటాలాలున్నూ ఇండియన్ పటాలాలున్నూ, పసిఫిక్ ప్రాంతాలలో ప్రజోద్యమాన్ని అణిచివేయడానికి పూనుకోడము లజ్జాకరముగా ఉంది. ఇది దుఃఖించవలసిన విషయము.

"భారతదేశ స్వాతంత్ర్యము బ్రిటీషువారికి అగ్నిపరీక్ష వంటిది"

ఈ ప్రకటనలన్నీ ప్రొఫెసర్ లాస్కీ పండిత జవాహర్‌లాలు నెహ్రూ 56 వ జయంతి దినోత్సవ సందర్భములో చేసినాడు.

పూర్తి వివరాలు

లండను, నవంబరు 14: పండిత జవహరిలాలు నెహ్రూగారి 56-వ జన్మదినోత్సవము సందర్భమున నేటి రాత్రి లండనులో సెయింటు సాంక్రాస్ టవున్ హాలులో సభ జరుపబడెను. బ్రిటిష్ కార్మికపక్షమునకు చెయిర్మను అగు హెరాల్డు లాస్కీగారు ఆ సభలో యిలా ఉపన్యసించారు:

క్రిప్సు సూచనలవంటి వాగ్దానముల మూలంగా భారతదేశ సమస్య పరిష్కరింప బడజాలదు. ఏదైనా వాగ్దానం చేస్తే మనస్ఫూర్తిగా పరిపూర్ణ హృదయంతో స్థిరసంకల్పంతో చెయ్యాలి. భారతదేశానికి స్వపరిపాలనాధికార బాధ్యతలు విధిగా చెందవలసియున్నవి. భారతీయులకు విధిగా లభింపవలసిన అధికార బాధ్యతలను వారికి ఒప్పజెప్పవలెను.

భారతదేశానికి సరియైన సార్థకమైన స్వాతంత్ర్య ప్రదానం చేయవలెనే సంకల్పము బ్రిటిష్‌వారికి మనస్ఫూర్తిగా ఉన్నట్లు వారి వ్యవహారధోరణివల్ల కన్పించుటలేదు.

నేను బ్రిటిష్ కార్మికపక్షము తరపున గాని కార్మికపక్ష మంత్రివర్గము తరపున గాని మాట్లాడుట లేదు. నేను విశాలమైన బ్రిటిష్ సామ్రాజ్యములోని ఒక పౌరుడనని యెంచుకొని మాట్లాడుచున్నాను. ఇప్పుడు ఏర్పడియున్న విషమావస్థలో కాలాతీతము కాక పూర్వమే సవ్యమైన కర్తవ్యమార్గమును మనము అనుసరింపవలెను.

పండిత జవహరిలాలు నెహ్రూగారు నాకు చిరకాలమిత్రులు. వారితో నాకు గల మైత్రికి నేను ఉప్పొంగుచున్నాను. కాంగ్రెసుపార్టీలో నెహ్రూగారొక్కరే విశిష్ట ప్రజ్ఞానిధులు. రాజకీయ వ్యవహార సమస్యలకున్నూ ఆర్థిక సమస్యలకున్నూ గల పరస్పర సంబంధమును ఆయన గ్రహించినట్లుగా ఇంకెవ్వరూ గ్రహించలేదు. భారతదేశ దారిద్ర్యమును పోగొట్టవలెననే విషయమే ప్రధానమైన అంశము. కాని భారత జాతీయైక్యత కుదరక పోవడము వల్లనే దేశముయొక్క ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి అవకాశం లేకుండా పోతున్నది. భారత జాతీయైక్యత ఏర్పడాలి. అటుపిమ్మట వారు అధికారం స్వీకరింప గల్గుతారు. ఆటుపిమ్మట దేశదారిద్ర్యమును వారు తొలగింప గల్గు

2-వ పేజీ చూడుడు

గంజాం - విశాఖ నియోజకవర్గం

కాంగ్రెస్ అభ్యర్థి నియామకం గురించి సర్దార్ వల్లభాయ్ వింతప్రకటన

పూనా, నవంబరు 14: "మన దేశ చరిత్రలో అత్యంత క్లిష్ట రోజులలో యిప్పుడు మనం ఉన్నాము. ఇట్టి సమయంలో కాంగ్రెస్‌వారులు అల్ప విషయాలను గూర్చి తగవులు లేవనెత్తడం బాగాలేదు, ప్రజలందరు ఐక్యతతో రాష్ట్రీయ అసెంబ్లీలలో కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చుటకు తప్పక ప్రయత్నించవలెను. అట్టి విజయం సాధించడం దేశం మొత్తానికి చాలా ముఖ్యం" అని ఒరిస్సా రాష్ట్రంలో గంజామ్ కోరాపుట్టి జిల్లాలందు కేంద్ర శాసనసభకు నిర్ణయించిన అభ్యర్థుల నియామకం విషయమై ఏర్పడిన అసంతృప్తి ఆపోహలను సర్దే నిమిత్తం సర్దార్ పటేలుగారు రేవాళి గావించిన ప్రకటనలో విన్నవించారు.

సర్దార్ పటేల్‌గారు ఆ ప్రకటనలో యింకా యిల్లా తెలిపారు.

కేంద్ర అసెంబ్లీకి గంజాము కోరాపుట్టి జిల్లాలనుండి కాంగ్రెస్ అభ్యర్థులను నిలిపినవిషయమై కొంత అపార్థం కలగడం జరిగి చాలా అసంతృప్తికి కారణమైనట్లు నాకు తెలుస్తున్నది. శ్రీ విశ్వనాథదాస్ గారి ఆనర్హతను ఇండియాప్రభుత్వంవారు తొలగించేట్టయితే, యీ నియోజకవర్గములో వారినే కాంగ్రెస్ అభ్యర్థిగా నియమించాలని కేంద్ర పార్లమెంటరీబోర్డు నిశ్చయించినది. కాని ఆయన ఆనర్హత తొలగించ వీల్లేదనే ఉత్తరవు చాలా ఆలస్యంగా అందిన కారణమున వేరే అభ్యర్థిని సకాలంలో నిలబెట్టక తప్పదాయెను. అపుడు సెంట్రల్ బోర్డువారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం సిఫార్సుచేసిన అభ్యర్థిని ఒప్పుకోడం జరిగింది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు ఒరిస్సారాష్ట్ర కాంగ్రెస్ సంఘంతో ఆలోచించకుండా తమ సిఫార్సును చేయడం సముచితముగాలేదు. ఈ విషయం కేంద్ర పార్లమెంటరీ బోర్డువారికి సకాలంలోనే తెలిసియున్నట్టయితే నిర్ణయం చేయటానికి ముందు కేంద్ర బోర్డువారు ఒరిస్సారాష్ట్ర కాంగ్రెసుతో కూడా ఆలోచించుటకు ప్రయత్నించియుందురు. ఈ నిర్ణయం జరిగినంత మాత్రాన ఒరిస్సా కమిటీ హక్కులకు యేమాత్రం భంగంకలుగదనీ యికమీదట యిట్టి పరిస్థితులేమైనా తటస్థిస్తే ఒరిస్సా కమిటీ హక్కులను పూర్తిగా సంరక్షించుటకు తప్పక చర్యగైకొనబడునని నేను నిశ్చయముగా చెబుతున్నాను.

శ్రీ. విశ్వనాథదాస్ అనర్హత తొలగక పోవడంచేతను బోర్డువారికి వేరే తగిన ఒరియా అభ్యర్థి దొరకకపోవడం చేతను, తిరిగి ఒరిస్సారాష్ట్ర కాంగ్రెస్‌కమిటీతో ఆలోచించటానికి వ్యవధి లేకపోవడం చేతను యీ నిర్ణయం చేయవలసి వచ్చింది.

రాష్ట్రాల సరిహద్దుల విషయమై ఎవరైనా యం. యల్. ఏ. లు పార్టీ సాంప్రదాయములేనిది వ్యక్తిగతం ఏమీ సాధింపలేరు. కనుక అభ్యర్థిగా నిలువదలచిన వారెవరే గాని ఆ కారణం తెలుపడంలో ప్రయోజనంలేదు.

ఈ కారణములవల్ల ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ పైఖరిని బట్టిగాని కేంద్ర ఎన్నికబోర్డు నిర్ణయంబట్టిగాని కలిగిన అపోహ అసంతృప్తి సమసిపోగలవని నేను విశ్వసిస్తున్నాను.

ఉత్తర విశాఖజిల్లా ఆంధ్రకాంగ్రెస్ కమిటీ బరంపుర పట్టణమందు లోకాంగ్రెస్ కమిటీని స్థాపించియున్నట్లు ఒరిస్సా కాంగ్రెస్‌వారులు తెలిపిన సమాచారం నాకు తెలిసింది. ఈ సంగతే నిజమైతే ఆచర్య పరిస్థితులను చిక్కుపరచడమే యగవలెను. వర్కింగుకమిటీవారు సాధ్యమైనంతత్వరలో దానిని చక్కబెట్టగలరు. ఈ సందర్భములలో ఒరిస్సా కాంగ్రెస్‌వారులు యీ అనవసరమైన వివాదాలను మాని కేంద్రబోర్డు నియమించిన అభ్యర్థినే మనఃపూర్వకంగా బలపరచి విజయం చేకూర్చాలని కోరుతున్నారు. అల్పవిషయాల వివాదాలవల్ల కాంగ్రెస్‌వారులు కాలమును వ్యర్థపరుచరాదు. గత ఎన్నికలలో ఒరిస్సాయే ప్రప్రథముగా కాంగ్రెసుకు అఖండవిజయం చేకూర్చెను. ఈ మాటుకూడా ఒరిస్సాప్రజలు కాంగ్రెస్‌నే బలపరచి తమ దేశభక్తిని చాటుదురని ఆశిస్తున్నాను. (అ. ప్రె.)

ఇక భారతవ్యవహారం బ్రిటన్ 'స్వవిషయం' కాదు

అమెరికన్ ప్రభుత్వ ఆదరభావం ఇప్పుడు వ్యక్తమవునా?

న్యూఢిల్లీ, నవంబరు 14: ఇకముందు భారతవ్యవహారం బ్రిటన్ దేశపు "స్వీయ వ్యవహారం"గ ఉండబోదని ఇక్కడి రాజకీయవేత్తలు అభిప్రాయపడుతున్నారు. సామ్రాజ్యదేశాలు, వలసరాజ్యాల పరిపాలనావ్యవహారాలలో యెవరివి వారే చూచుకుంటూ ఒకరికిచెందిన విషయాలలో ఒకరు కలగచేసుకోకుండా చూసీ చూడనట్లు సరిపుచ్చుకుపోతూ ఉండవలసేది సంప్రదాయంగాను, ఆచారంగాను, మూజువాణీ మర్యాదగానూ ఉంటూవచ్చింది. రెండేళ్లక్రితం కంసల్ లూయిస్ జాన్సన్‌ను, విలియమ్ ఫిలిప్సును అమెరికాప్రభుత్వం తన ప్రతినిధులుగా యిక్కడ నియమించి భారతదేశమంటే తనకున్న సాదర భావం చూపినప్పుడు చర్చిల్ యీ సంప్రదాయానుసారమే అందుకు తలపంకించాడు.

కాని ఇప్పుడు ఇండో-చైనా, ఇండోనీషియాలలో బ్రిటన్ ఆయుధాలు పట్టుకొని, జోక్యం చేసుకుంటున్నది. కనుక యీ సంప్రదాయం భగ్నమైనట్లేనని అంటున్నారు. దూరప్రాచ్యంలోని తమ సామ్రాజ్యాలను రక్షించవలసిందిగా ఫ్రెంచి, డచ్చి ప్రభుత్వాలవారు బ్రిటన్‌ను కోరిఉండవచ్చునుగాక. ఏమైనప్పటికీ ఇప్పుడు బ్రిటన్ యిలా కలుగజేసుకున్నందున పరాయివారి ప్రమేయాన్ని అంగీకరించినట్లేను. చర్చిల్ "స్వంతచ్యాపార" మన్నదానిలో మూడోపార్టీవారి జోక్యానికి ఒప్పుకున్నట్లేను. కనుక రెండేళ్లనాటి అమెరికన్ ప్రభుత్వాదరము భారతవిషయంలో ఇపుడు యెలా వ్యక్తమై నిజాయితీ అనిపించుకుంటుందో చూడవలసి ఉన్నది. (స్వ. వి)

కాకుండా తటస్థగాత్రులయిన శత్రువులకు కూడా చికిత్సచేయవలసి ఉంటుందని అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిబంధనము అయి ఉంది. అందువల్ల యుద్ధములో పాల్గొనకుండా కేవలము వైద్యసహాయార్థము మిలటరిలో చేరినవారిమీద రాజద్రోహ నేరాలు ఆరోపించడానికి వీలులేదు.

డాక్టరు లక్ష్మి వైద్యము చేసింది

అందువల్ల నేరారోపణము లేదు

న్యూఢిల్లీ, నవంబరు 14: వచ్చే ఆరు మాసాలలో ఆజాద్ హింద్ ఫౌజు బాబుతువారిని నాబ్బగందలముందని విచారణ చేస్తారని యూఢిగా తెలుస్తూఉంది. వీరిని ఆరు కోర్టుమార్షల్‌లు విచారిస్తవి. మూడు మార్షల్ కోర్టులను ఢిల్లీ లాల్‌ఖిల్లాలోనే ఏర్పాటుచేస్తారు. మరి మూడు మార్షల్ కోర్టులను ఢిల్లీ కాంటోన్ మెంటులో ఏర్పాటు చేస్తారు. ప్రతి కోర్టుమార్షలు కున్నూ న్యాయము చెప్పే సభ్యులు ఏడుగురు ఉంటారు. వీరిలో కొంతమంది బ్రిటీషువారున్నూ కొంతమంది భారతీయులున్నూ ఉంటారు.

రాజుగారిమీద యుద్ధము సాగించినారనే నేరానికి కాకుండా ప్రత్యేకనేరాలకై ఇండియన్ నేషనల్ ఆర్మీలో వారిని ఈ మార్షల్ కోర్టులఎదుట విచారణపెట్టదలచుకొన్నారు. జవర్లాల్‌తో పాటు పనిచేసిన యుద్ధభియోదీల విచారణలుకూడా త్వరగా ఆరంభము అవుతవని తెలుస్తున్నది.

ఝాన్సీరాణి రెజిమెంటు కమాండరుగా పనిచేసిన డా॥ లక్ష్మి అనే ఆమెమీద ఏ విధమయిన చర్యయున్నూ తీసుకోలేదు. అందుకు కారణము విచారించగా యుద్ధము అయిపోయే రోజులలో ఆమె యుద్ధములో పాల్గొనలేదనిన్నీ ఆస్పత్రిలో పని చేస్తూ తటస్థగాత్రులయిన జపానువారికిన్నీ బ్రిటీషువారికిన్నీ చికిత్స చేస్తూఉండనీ అందువల్ల ఆమెమీద చర్య తీసుకోలేదనిన్నీ తెలుస్తూఉంది.

మిలటరి కొలువులో ఉన్నప్పటికిన్నీ వైద్యము చేసేవారిమీద కేసులు పెట్టరని తెలుస్తూఉంది. ఏమంటే మిలిటరీలో కొలువుచేస్తూ ఉండేవారు తమవారికే

బర్మా మలయాలకు నెహ్రూ ప్రయాణం

అక్కడి పరిస్థితుల విచారణకై రాయబారం

ఈ వారాంతానికి సౌకర్యాలు కలగవచ్చును

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 14: పండిత జవహర్‌లాల్ నెహ్రూ అనతికాలంలోనే బర్మా మలయా దేశాలకు పోయిరావచ్చును. మలయాలోని భారతీయులు చాలామంది అరెస్టు కాబడినందుకు ఇక్కడ అందోళనగా ఉన్నది. వారిని గురించిగాని మలయాను గురించిగాని సమాచారం యేమంత తెలియటంలేదు. అరెస్టుకాబడిన వారికి కోర్టువిచారణ సమయమందు డిఫెన్సు ఏర్పాట్లు చేయవలసి ఉన్నది. ఇందు నిమిత్తం తమ ప్రతినిధులను అక్కడకు పంపే వీల్లు చేయవలసిందిగా ఆహింఫౌజు రక్షణి (డిఫెన్స్ కౌన్సిల్) వారు నైస్రాయికి వ్రాసి ఉన్నారు. వైస్రాయి సంయుక్త రాష్ట్ర సంచారం ముగించుకొని యీ వారం ఇక్కడికి తిరిగివస్తాడు. ఆయన రాగానే యీ ఆలోచన లేలి పండిత నెహ్రూ మరికొందరిని కలుపుకొని బర్మా మలయాలకు వెళ్లే సౌకర్యం కలుగుతుందని ఇక్కడ భావిస్తున్నారు.

లాహోరు కోట జయిలులో హింసలు

కాంగ్రెస్ విచారించవలెను

లాహోరు, నవంబరు 14: గాంధీమహాత్ముడేసుభాషచంద్రబోసును జపానుపంపించినట్లున్నూ జపానువారు దండయాత్ర చేస్తే రాయబారము నడపడానికి సి. రాజగోపాలాచార్యులను నియమించినట్లున్నూ చెప్పమని సి. ఐ. డీ. లు తన్ను లాహోరుకోట బందిఖానాలలో మహా హింసపెట్టినట్లుగా పంజాబు కాంగ్రెసు సోషలిస్టు పార్టి మాజీ కార్యదర్శి పురక్‌చంద్ ఆజాద్ చెప్పినాడు.

ఈ విధముగా చెప్పమని సి. ఐ. డీ. లు రోజూ లాహోరుకోట జయిలులో పది గంటలసేపు ఆజాద్‌ను బాధపెట్టినట్లున్నూ సి. ఐ. డి. ఆఫీసరు దగ్గిరకు తనను ఇద్దరు లావాటివాండ్లువచ్చి కిందఘట్రోసి లాగుకొనిపోయేవారనీ మండు వేసంగిలో దాహము అయినా తాగనీయకుండానూ మలమూత్రవిసర్జన అయినా చేసుకోనీయకుండానూ బాధపెట్టేవారనిన్నీ ఆజాద్ తెలియజేసినాడు.

సి. ఐ. డి. లు చెప్పినట్లుగా చెప్పకపోయేట్లయితే తనమీద ఒక కుట్రకేసు బనాయిస్తామని సి. ఐ. డీలు బెదరించినట్లున్నూ ఇంకా వైస్రాయికౌన్సిల్‌లో సభ్యుడుగా ఉన్న యం. యస్. ఆనీగవర్నమెంటు రహస్యాలన్నీ కాంగ్రెసువారికి చెపుతూ ఉంటూడని సి. ఐ. డీలు చెప్పమన్నట్లున్నూ ఆజాద్ చెప్పినాడు.

ఆజాద్ పంజాబులో వివిధజయిళ్లలోనూ లాహోరుకోటజయిలులోనూ మూడు సంవత్సరాలు ఉన్నాడు.

లాహోరుకోట జయిలులో చేసినఘోర హింసలనన్నిటినీ కాంగ్రెసు పెద్దలు విచారణ చేయించవలెనని ఆజాద్ సలహా యిస్తున్నాడు.

నరేంద్రమండలి ప్రతిష్టంభన సమాప్తం

జనవరి 17 తేదిన నరేంద్రమండలి సభ

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 13: రాబోవు నరేంద్రమండలి సమావేశము జనవరి 17 తేదిన యిచ్చట ప్రారంభమగునని ప్రకటన జరిగినది. నరేంద్రమండలిలో నేర్పడిన ప్రతిష్టంభనము పూర్తిగా తొలగి పోవుటవల్లనే యిట్టిప్రకటన జరిగెనని భావింపబడుచున్నది. ఈ వివాదములో నరేంద్రులకు కలిగిన లాభము ఒక్కటిమాత్రమే. అదియేదన సర్ ఫ్రాన్సిస్ వైలీ సం॥ రా॥ గవర్నరుగా పంపివేయబడెను. ఐనప్పటికి వైలీగా రనుసరించిన విధానముమాత్రము యేమియు మారలేదు. నరేంద్రమండలి స్థాయి సంఘసభ్యులందరు ఒక్కుమ్మడి రాజీనామా నిచ్చుటకు కారణభూతమైన సర్ ఫ్రాన్సిస్ వైలీలేఖ, నరేంద్రులకు వైలీ వ్రాసినలేఖ ఉపసంహరించుకొనబడలేదు. ఐనప్పటికి రాజీనామాలన్నియు మరలు లేమియు లేకుండా ఉపసంహరించుకొనబడినవి.

ప్రతిష్టంభనమునకు కారణములు

నరేంద్రుల ప్రతిష్టంభనము సంధి హక్కుల సంచర్భమునను ఈ హక్కులకు వ్యాఖ్యానముచేయు సందర్భమున

2 వ పేజీ చూడుడు

కొత్తమంత్రివర్గం మీద బ్రిటిష్, డచ్చివర్గాల ఆశలు

సురబయాలో ఇంకా తీక్ష్ణసమరం

బటేవియా, నవంబర్ 14: బ్రిటిష్, భారతసేనలు ఒక 'పద్ధతి ప్రకారం' యుద్ధంచేస్తూ శిథిలమైన సురబయాలోకి చొచ్చుకుపోతున్నాయి, ఇండోనేసియన్ల ప్రతిఘటన కూడా అడుగడుగుకూ ప్రబలమౌతూనే ఉంది. ఈ పరిస్థితి ఇల్లా ఉండగానే, 'ప్రజాస్వామిక సంస్కరణ'లను వాంఛించే 'మంత్రివర్గం' ఏర్పడింది. కనుక రక్తపాతం నిలిచిపోవచ్చుననే ఆశలు కనిపిస్తున్నాయి.

సురబాయానుంచి వచ్చిన తాజావార్తలనుబట్టి, అక్కడ యుద్ధం ఎడతెగకుండా ఘోరంగా జరుగుతున్నదని తెలుస్తోంది. నాకా స్థావరంలో ఇండోనేషియన్ల చేతులలోఉన్న లక్ష్యాలపై 3,500 పౌండ్ల బాంబులు వేయబడినట్లుకూడా తెలుస్తోంది.

సురబాయాకు దక్షిణాన ఇండోనేషియన్లు టాంకులను ఉపయోగిస్తున్నట్లు అనుమానం కలిగింది. అందువల్ల రాయల్ విమానాలు బాంబులేశాయి. ఆసందర్భంలో ఒక విమానం విమాన వ్యతిరేక శతఘ్నుల వాతబడింది.

ఐనా ఇండోనేషియా మంత్రివర్గంలో వచ్చిన మార్పు బటేవియాలో ఒకవిధమైన ఆశాభావం కలిగించింది. కొత్త మంత్రివర్గం రక్తపాతం నిలిపివేసి, రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించవచ్చుననిబ్రిటిషు, డచ్చివర్గాలవారుఆశిస్తున్నారు

సురబాయాలోని ఇండోనేషియన్లను నిరాయుధుల్నిచేయ ప్రయత్నిస్తున్న బ్రిటిషువారిని ప్రతిఘటిస్తున్న అతివాదులను అదుపులో పెట్టడం, డచ్చివారితో ఒడంబడిక చేసుకోవడానికి సిద్ధపడడం ఈ విషయాలలో కొత్త మంత్రివర్గం చూపే సామర్థ్యంమీదనే అంతా ఆధారపడివుంది.

కొత్త ప్రధాని సుల్తాన్ షరీర్, దేశభద్రతాశాఖ మంత్రి అమీర్ జరిఫుద్దీన్, మంత్రివర్గంలోని మరి ముగ్గురూ సురబాయా వెళ్ళి అక్కడి పరిస్థితి పరిశీలించనున్నారు. ఇది ఇట్లాఉండగా బ్రిటిషువారు కొత్త మంత్రివర్గాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ వాన్‌మూక్‌తో సమావేశపరచడానికి ప్రయత్నిస్తున్నారు.

WANTED

AGENTS FOR SELLING Oil Ghanis on Commission basis in Madras Presidency. Please communicate at once with Jas. Alexander & Co. Ltd., 15, Watgunge Street, Kidderpore P. O., Calcutta, stating terms etc.

కావలెను

చౌకగానున్న స్టాండర్డు సిగరెట్లు అమ్మటానికి ప్రతిగ్రామము, నగరము, పట్టణములోను మంచి మరియాద ఏజంట్లు కావలెను.

FEDERAL CIGARETTE Co., No. 330, LAHORE.

ప్రకటన

వేలకొలది ప్రజలు మానల్లసిమెంటు వారి యిండ్లకు వాడి సంతృప్తి పొందియున్నారు. పొలగచ్చును మించిన శోభ చేకూర్చును. స్వల్పధరలో యింతటి శోభ నిచ్చు మరియేయితర రంగులు లేవు. మిల్లులకు, వర్కుషాపులకు, మూసలు తయారుచేసుకొనుటకు వలయు టెస్టు, ప్లేకు, గ్రాఫైటు మావద్ద దొరకును. వలయువారు వెంటనే వివరములకు వ్రాయండి.

కె. ముత్యం, ప్రొప్రైటర్,
శ్రీమార్తాండాచలగ్రాఫైటు మైనింగ్ వర్క్స్, రాజమండ్రి.

నోటీసులు

ఉత్తర విశాఖపట్నము జిల్లాలో వుండుకున్న శ్రీకాకుళం కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకులో కాలపరిమితి గల డిపాజిట్లు (Fixed Deposits) పైని వడ్డీ సాలుకు 8½% చొప్పున యివ్వడమగును. వడ్డీ ఆరునెలల కొకసారి యివ్వడమగును.

కవిరాయుని వేణుగోపాలము,
కార్యదర్శి.

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్.

ఓ. పి. నెం. 222 ఆఫ్ 1945.

1913 సం॥ రం 7 వ యిండియన్ కంపెనీస్ ఆక్టు ప్రకారమున్ను లిక్విడేషనులో వున్న నవీన భారత్ ఫిలింసు లిమిటెడ్ విషయములోనున్ను.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, ఇక్స్పెక్షన్ కమిటీని నియమించడమా మానడమా అనే విషయములో క్రెడిటర్ల కోరికను తెలుసుకొనుటకుగాను పై కంపెనీ క్రెడిటర్ల మీటింగు మద్రాసు, హైకోర్టు, అఫీషియల్ రిసీవరుగారి ఛేంబర్సులో, 1945 నవంబరు 28 వ తేదీ బుధవారము మ॥ 3 గం॥కు జరుగును కావున సదరు సమావేశమునకు క్రెడిటర్లందరు హాజరుకావలెనని కోరబడుచున్నారు.

మరియు పైందుమూలమున తెలియపరచునదేమనగా, పైన తెలిపిన పనికిగాను, పైన తెలిపిన స్థలములోనే, 1945 డిశంబరు 4 మంగళవారము మ॥ 3 గం॥కు పై కంపెనీ కంట్రిబ్యూటరీల మీటింగు జరుగునుగాన సదరు సమావేశమునకు కంట్రిబ్యూటరీలు యావన్మంది హాజరుకావలెనని కోరబడుచున్నారు.

హైకోర్టు, మద్రాసు, 13-11-1945. } వి. త్యాగరాజన్, అఫీషియల్ రిసీవరు.

తెనాలి తాలూకా మున్నంగి కాపురస్తుడు శ్రీపతి పండితారాధ్యుల సుబ్రహ్మణ్యం అయ్యవార్లకు ప్రథమ భార్య కుమారుడను మయినరు నాగవిజయవరప్రసాద్ అయ్యవారుకు నేను గార్డియన్ గా తండ్రినుండి వేరుపడి 24-12-44 తేదిన పార్టిషన్ దస్తావేజు వ్రాయించుకొని రిజిష్టరు చేయించుకొని వున్నాము. అప్పటినుండి మైనరును మైనరు ఆస్తిని నా స్వాధీనములో వున్నది.

తండ్రి సుబ్రహ్మణ్యం అయ్యవారు మయినరుకు వ్యతిరేకముగా వ్యవహరిస్తూ వున్నాడు. మయినరు ఆస్తిని అంగులోని పైరును, అమ్మకలెనని మయినరును నష్టపరచవలెనని ప్రయత్నించుచూ వున్నాడు. పంపిణి తర్వాత అట్లు అయ్యుటకు అధికారము లేదు. దయచేసి మైనరుకు సంక్రమించవు. మయినరును పంపిణి దస్తావేజు షెడ్యూలు దాఖలా మైనరు ఆస్తిని బాధించవు. సదరు దస్తావేజులో మయినరుకు వచ్చిన బాకీలు లేవు. అన్నియు తండ్రియే తీర్చుకొనే బాధ్యత. మైనరు వాటా క్రింద నేను రు 700/- నోటు వ్రాసియిచ్చి రు 325/-లు చెల్లు యిచ్చినారు. కావున సుబ్రహ్మణ్యం అయ్యవారుచేసే బాకీలకు మైనరుకు బాధ్యత లేదు. నేను తెచ్చే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు. నష్టపడుదురు అని తెల్పుకొనేది.

మున్నంగి. 12-11-45 } శ్రీపతి పండితారాధ్యుల నాగవిజయవరప్రసాద్ అయ్యవారు మైనరైనందున నెక్స్టుఫ్రెండ్ మేనత్త మల్లంపల్లి భ్రమరాంబ.

గంటల పంచాంగం

పార్థివ సం॥ కార్తిక సు॥ ఏకాదశి

1945 సం॥ నవం 16 శుక్రవారం

సు॥ 5 ఉ 6-35 వ్యా 4-27 ఉ భా 12-39

వర్జ్యం రా 1-54 మ 3-24 వ.

దుష్టదినము.

సు॥ ప్రయోదశి నవం 17 శనివారం

సు॥ త్రి రా 2 2 కే వ 1-6 వర్జ్యంలేదు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ కార్తిక సు॥ ఏకాదశి శుక్రవారము

అట్లీ ఆత్మస్తుతి

బ్రిటిషు ప్రధానమంత్రిగ విన్స్టన్ చర్చిల్ ఉపన్యసించిన నాలుగుసంవత్సరములకు క్లిమెంట్ అట్లీ అదే హోదాలో అమెరికను శాసన సభల సంయుక్త సమావేశములో ఉపన్యసించిరి. సభికులు పొగడనూలేదు; తెగడనూలేదు. ఒక విధమగు నిర్లక్ష్యభావమును ప్రదర్శించిరి.

చర్చిలు ఉపన్యసించిన పటి పరిస్థితులువేరు. యుద్ధము తీవ్ర దశలోనున్నది. అంతిమ విజయమును సాధించుటె అందరి లక్ష్యముగ నుండెను. అప్పటి పరిస్థితులకనుగుణముగనె చర్చిలు ప్రసంగించియుండెను. అమెరికా యుద్ధ కృషిని ప్రశంసించెను. ప్రజాస్వామికమును కొనియాడెను. తన అమెరికను సంబంధమును 'సగర్వముగ' తెలుపుకొనెను. రోము నందున్నప్పుడు రోమనువలె ప్రవర్తింపుడన్న ఆంగ్ల ఆర్యోక్తి ననుసరించిన చర్చిలు అమెరికనులస్తుతిని, ఆమోదమును పొందుటలో ఆశ్చర్యములేదు.

అట్లీ ఉపన్యాసమున పరనింద లేకున్నను ఆత్మస్తుతి అధికముగనున్నందున, కార్మిక సమ్మెలతో క్షోభిస్తున్న సమయమున కార్మికపక్ష ప్రశంసలు అమెరికను ధనికవర్గమునకు వెగటుగనుండుట సహజము. బ్రిటిషు కార్మిక ప్రభుత్వమునుగురించి ప్రబలిన అపోహలను తొలగించుట అట్లీ ఉద్దేశ్యము. బ్రిటిషు ప్రధాని ప్రసంగమువల్ల అమెరికను ధనస్వామ్యమున ప్రతికూల భావము పొచ్చినదనుటకు కాంగ్రెస్ సభ్యుడు ఎ. యల్. మిల్లర్ ప్రభృతుల ప్రకటనములు చాలు.

చర్చిల్ వలెనే అట్లీ కూడ కొన్ని ధర్మపన్నములు చెప్పెను. దక్షిణాఫ్రికా ప్రధాని ఫీల్డ్ మార్షల్ స్మట్సు వెనుక బ్రిటిష్ పార్లమెంటు సమావేశమున గావించిన ప్రసంగమునకు సన్నిహితముగ నున్నది అట్లీ ఉపన్యాసము. కాని ఇతర ప్రపంచ మానాడు స్మట్సు ప్రసంగము నెట్లు విమర్శించెనో నేడు అట్లీ ప్రసంగమునుకూడ అట్టి విమర్శలకు గురిచేయును. బ్రిటిషు సామ్రాజ్యము విషయమున చర్చిలు, స్మట్సు అట్లీలు ఒకే విధమగు యాభిప్రాయములు తెలిపిరి. తమ వ్యాపారాభివృద్ధికి బ్రిటిషు సామ్రాజ్య విధానము ప్రబల ప్రతిబంధకమని భావించుచున్న అమెరికనులకు "మాసామ్రాజ్యము కష్టాంత ప్రాయము" అన్న అట్లీ ప్రకటన ఉత్సాహకారకము కానేరదు.

బ్రిటిషు ప్రధాని ప్రకటన అసంబద్ధములతో కూడుకొని యున్నది అమెరికన్లు గ్రహింపక పోలేదు. "భారతీయులు తీసుకొనుటయె తరువాయిగ భారత దేశమునకు 1942 నుంచి స్వాతంత్ర్యము ఉండనే ఉన్నదని వాషింగ్టనుకు బయలుదేరుటకు పూర్వము వెలిబుచ్చిన భావములనె అమెరికను సభలలో అట్లీ ప్రకటించెను. భారత దేశము ఇండో-చైనా, ఇండోనీసియా, సయాంలలో బ్రిటిష్ విధానము అమెరికాలో నిశితవిమర్శకు గురియగుచున్నది.

"మా దేశమును స్వర్గధామము చేయుచు బయట నరకముగా ఉంచలేమని మా విశ్వాసము" అన్న అట్లీ మాటకు అమెరికనులు ఎట్టి ప్రాధాన్యమును ఇవ్వజాలరు. భారత ప్రభుత్వధనముతో అమెరికాలో బ్రిటిషు అధికారవర్గ మెంతటి ప్రచారము చేసినను, అమెరికనులకు బ్రిటిషు ప్రభుత్వ ఇండియా విధానము సమగ్రముగ తెలిసియేయున్నది. మానవస్వాతంత్ర్యమున నమ్మకమున్నదని ఘోషించుచు భారతదేశమున ఇంకను వేలకొలది జాతీయవాదుల నిర్బంధమునందుంచుట ఎట్టి రాజనీతియని అమెరికను ప్రజలు ప్రశ్నింపకపోరు.

ఇక వర్తకవాణిజ్యములగురించి అట్లీ యభిప్రాయములు అమెరికన్ వర్తకవర్గములకు రుచింపవు. ఏవిధముగ చూచినను బ్రిటిష్ ప్రధాని ప్రసంగము బ్రిటిషు అమెరికన్ సంబంధముల పెంపుకు గాని, బ్రిటిషు కార్మికపక్ష ప్రతిష్ఠను హెచ్చు చేయుటకు గాని ఉపకరింపదు. అంతేగాక దేశమున సోషలిస్టు విధానమును, దేశాంతరమున సామ్రాజ్యవిధానమును అనుసరించుట సాధ్యము కాదని, రెండు విధానములు సమన్వయము కావని స్పష్టమైనది. అట్లీ ఉపన్యాసమునకు కార్మికపక్ష అధ్యక్షులు హెరాల్డులాస్కీ ఇచ్చిన సమాధానమె చాలును. బ్రిటిషు ప్రజ లాస్కీ హెచ్చరికను పాటించి, తమ ప్రభుత్వము వాగ్దానపాలనము చేయునట్లు చూచెదరు గాక.

సర్దార్ ఉక్రోషం

భారతదేశము ఇప్పుడువిషమావస్థలో ఉన్నదనీ, ఈసమయమున కాంగ్రెస్‌వాదులు చిల్లరసమస్యల విషయమై వివాదములలోకి దిగజాలరని తెలుపుచూ సర్దార్ వల్లభాయ్‌పటేలుగారు అదేపనిని చేయుట విపరీతముగ నున్నది. కేంద్రశాసనసభకు గంజాం-విశాఖపట్నంజిల్లా నియోజకవర్గమునుండి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అభ్యర్థిని సూచించుటను ఉత్కళరాష్ట్రీయులు ఆక్షేపింపగ, వారి ఆక్షేపణలు సహేతుకమా, నిర్హేతుకమా యని విచారింపక వెంటనే ఉత్కళుల వాదము సంగీకరించి తీర్పుచెప్పుట పటేలుగారికె తగిపోయినది. ఉత్కళ కాంగ్రెస్ కమిటీని అభ్యర్థి నియామకము విషయమున ఆలోచించనందుకు పటేలుగారు ఆంధ్రకాంగ్రెస్ కమిటీని తప్పుబట్టిరి. పూర్వాపరములు తెలియక, ఉద్దేశములో, ఈ విషయమై జరుగుచున్న ఆందోళనను ఆపుచేయవలెనను ఆతురతలో, పటేలుగారిట్లు ప్రవర్తించియుండనవచ్చును. కాని కేంద్ర పార్లమెంటరీ కమిటీవారు విశ్వనాథదాస్‌గారినె నియమింప నిర్ణయించినట్లు పటేలుగారు ప్రకటించిరి. వీరు ఈ నిర్ణయమునకు వచ్చుటకు ముందు ఆంధ్ర రాష్ట్రకాంగ్రెస్ కమిటీ యభిప్రాయమును తెలుసుకొనిరా? ఆతరువాతనైనా ఆ నిర్ణయమును ఆంధ్ర కమిటీకి తెలిపిరా? అసలు ఈ నియోజకవర్గము ఆంధ్రులదే నని, ఇందున్న దాదాపు నల్లభై వేల వోటరులలో ముప్పాతికమంది ఆంధ్రులేనని పటేలుగారికి తెలుసునా? ఉత్కళ కాంగ్రెసు కమిటీ ఎవ్వరినీ సంప్రతించకనె నిశ్వనాథదాసుగారిని సూచించుట సబబేనని పటేలుగారు అంగీకరించుచున్నారు. అట్టి సందర్భంలో ఆంధ్రకాంగ్రెసుకమిటీ తమ అభ్యర్థిని సూచించుటలో అక్రమమేమున్నదో పటేలుగారికె తెలియవలెను. ఆంధ్రకాంగ్రెసు కమిటీ సిఫార్సులను అలక్ష్యంచేసి పటేలుగారు ప్రకటించినట్లు కేంద్ర పార్లమెంటరీ సంఘము విశ్వనాథ్‌దాసుగారినే నియమించియున్న ఇప్పటి ఆందోళనమును మించిన ఆందోళనము సాగియుండెడిది. అంతేగాక కాంగ్రెసు అధికారవర్గము ఆంధ్రులయెడ ఎప్పుడు అన్యాయముగనె ప్రవర్తించుచున్నదను భావము ప్రబలి, భవిష్యత్కార్యక్రమమునకు తీవ్రప్రతిబంధకముగ పరిణమించియుండెడిది. పటేలుగారి ధోరణి మొదటినుండియు ఆంధ్రులకు ప్రతికూలముగనె యుంటున్నది. లోగడ ఆంధ్ర రాష్ట్రవిషయమున కూడ వీరిదే విధముగ ప్రవర్తించియుండిరి.

పటేలుగారి నియోజకవర్గసమస్యతో ఊరుకొనక బరంపురంలో ఆంధ్రులు విడిగా పట్టణకాంగ్రెసు కమిటీని ఎర్పాటుచేయుటను విమర్శించిరి. కార్యవర్గ మీ విషయమును త్వరలో సర్దుబాటుచేయనున్నదని బెదరించుచున్నారు. కాని బరంపురం నగరంలో ఆంధ్రులే అధికసంఖ్యాకులుగ నున్నారనీ, లోగడ బరంపురంలో ఆంధ్ర కాంగ్రెసుకమిటీ ఉండి పనిచేయుచున్నదనీ వీరికి తెలియదా? బరిస్సా-ఆంధ్ర సరిహద్దు నిర్ణయము సరిగ్గాలేదనీ, తిరిగి జనాభాను అనుసరించి ఏర్పాటుచేయవలసియున్నదనీ పట్టాభి, హరికృష్ణమెహతాబ్ గార్లిటీవలనె ప్రకటించియుండిరి. భాషాప్రయుక్తరాష్ట్ర విభజనము కాంగ్రెసు ప్రణాళికలో నున్నందున ఆంధ్రులకు కలిగిన కొద్ది ధైర్యము పటేలుగారి విపరీత వైఖరితో తొలగిపోగలదు.

బరంపురం కాంగ్రెసుకమిటీని గురించి అఖిలభారతకాంగ్రెసు కమిటీకిని, ఆంధ్రకాంగ్రెసు సంఘమునకును ఉత్తరప్రత్యుత్తరములు జరిగిననని తెలియుచున్నది. ఈసమయమును చూచుకొని ఉత్కళులు బరంపురం ఆంధ్రులకు చేయనున్న అపచారమును నివారించుటకు ఆంధ్ర కాంగ్రెసు సంఘం గట్టిగ ప్రయత్నించవలసియున్నది. అవసరమైన మద్రాసులో వలెనె అక్కడ రెండు సంఘములు ఉండవచ్చును. అఖిలభారత కాంగ్రెసు కమిటీకి ఆంధ్రకాంగ్రెసు కమిటీ ఎట్టి హామీని ఇచ్చి ఉండదని భావిస్తున్నాము.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశం

పూనా, నవంబరు 11: డిసెంబరు మొదటివారములో కలకత్తాలో కాంగ్రెసు వర్కింగ్ కమిటి సమావేశము కావచ్చునని తెలుస్తున్నది.

ఆ సమయమప్పుడు గాంధీమహాత్ముడు కలకత్తాలో ఉంటాడు.

నరేంద్రమండలి

(1-వ పేజీ తరువాయి)

ను ఉత్పన్నమయ్యెను. యుద్ధానంతర ప్రణాళిక ఈ ప్రతిష్టంభనమును క్రమంతరించవలసియున్నది.

యుద్ధానంతర పునర్నిర్మాణ విషయమున, బ్రిటిషు ఇండియాలో నవలంబింపబడు కార్యవిధానముల నిర్వచనములో తమ్ముగూడ చేర్చుకొనవలెనని సంస్థానాధిపతులు కోరిరి. కాని ఆ విధానమునలపవారు కట్టుబడియుండ నిష్టపడలేదు. యుద్ధానంతర పునర్నిర్మాణము విషయమున యేదైన ఒక యేర్పాటుచేసికొనబడినప్పటికి, ఇట్టి విషయములలో ఏ సంస్థానమైనను విజ్ఞప్తిచేయు హక్కుకు భంగమేమియు నుండరాదని నరేంద్రులు స్పష్టముగా తెలిపియుండిరి.

దేశమును పారిశ్రామిక దేశముగా చేయు విషయము వివాదగ్రస్థమైన అంశములలో ముఖ్యమైనది. కంట్రోలుకు సంబంధించిన విషయములు, అనగా పెట్టుబడి ధనమును కంట్రోలు చేయుట; లైసెన్సు లిచ్చుట, పరిశ్రమలను యొక్కడ స్థాపింపవలెనో నిర్ణయించుట, యంత్రములను, యంత్రసామగ్రిని ఒక స్థలమునుండి మరియొక స్థలమునకు మార్చుట, ఉత్పత్తియైన సరుకు నాణెమును గారంటీ చేయుట, లాభాలను నియమించుట, ఉత్పత్తి ఖర్చును బ్రిటిషు ఇండియాకు భారత సంస్థానములకు సమము చేయుట, అను విషయములు ఈతగాదాలో చేరియున్నవని బ్రిటిషు ఇండియావారనుచున్నారు. బ్రిటిషు ఇండియా నుండి సంస్థానములకు అక్రమముగా పెట్టుబడిధనము ప్రవహించుచున్నదా అను విషయమును విచారింపవలెనని సంస్థానాధీశ్వరులుకోరి సమస్యను తప్పింప ప్రయత్నించిరి. ఉత్పత్తి ఖర్చులను సమముచేయు విషయమున, సంస్థానములయందలి పన్నులను, పూలి ఖర్చులను 20 సంవత్సరములలో బ్రిటిషు ఇండియాలో సమముచేయు స్వాతంత్ర్యమును నరేంద్రులు కోరిరి. బ్రిటిష్ ఇండియాకు పంపుటకుగాను సంస్థానములో తయారుచేయబడు సరుకులపై రాబడిపన్ను విధించుటచే పరిస్థితులు విషమమయ్యెను. ఈ విషయమున బ్రిటిష్ ఇండియావారు లొంగిపోయిరి. పెక్కులద్వారా చెల్లింపబడి, సంస్థానములలో రొక్కంగా మార్చుకొనబడు ద్రవ్యము సంస్థానములలో చెల్లింపబడు ద్రవ్యముగా నెంచబడునని బ్రిటిషు ఇండియా న్యాయ సలహాదార్లు అభిప్రాయపెడుచుంటచే ఈ విషయమున బ్రిటిషు ఇండియా లొంగిపోయెను. ఐనప్పటికి యిట్టి సరుకులను బ్రిటిష్ ఇండియా సరిహద్దులలో డెలివరీ యివ్వలెనని బ్రిటిషు ఇండియావారు పట్టుబట్టిరి. ఈవిధముగా సరుకులను వప్పజెప్పనయెడల పన్నులను తప్పించుకొనజూచువారిని బ్రిటిష్ ఇండియాలో పట్టుకొన వీలగునను ఉద్దేశ్యముతో వారీపట్టు బట్టిరి. ఇందుకు సంస్థానములవారు యింకను అంగీకరింపలేదు. బ్రిటిషు పారిశ్రామికులును, ఐరోపీయ పారిశ్రామికులును సంస్థానములలో పరిశ్రమలను స్థాపించవలెనని వారు ఆహ్వానించియున్నారు.

ఈ సందర్భమున సర్ ఫ్రాన్సిస్ వైలీగారు నిర్వచించిన కార్యవిధానమును తెలియజేయుట అసమంజసము కాబాలదు. 562 సంస్థానములలో నత్యధిక భాగము బహుచిన్నవి. వాని ఆదాయపన్నులు బహు పర్యాప్తమైనవి. కనుక భారతదేశ యుద్ధానంతర పునర్నిర్మాణకార్యక్రమంలో అవి తోడ్పడునని ఆశించుట నష్టిభమ అని సర్ ఫ్రాన్సిస్ వైలీగారు చెప్పిరి. 'యుద్ధానంతర పునర్నిర్మాణ సూచనలను కొనసాగించుటకు కేంద్రప్రభుత్వమువారు ఈ సంస్థానములకు ద్రవ్యసహాయము చేయవలెనని మాత్రము నేను సూచింపదగియున్నది. ఇట్టి సహాయమును కేంద్రప్రభుత్వమువారు చేయ నిష్టపడుదురా అను విషయమును యిప్పుడు చెప్పగల స్థితిలో నేనులేను. ఇష్టపడేయెడల కేంద్ర ప్రభుత్వమువారు తమ ఏజంట్లద్వారా ద్రవ్యమును పెట్టింపవలెను. ఉదాహరణగా, బ్రిటిష్ ఇండియాయందలి పన్నులు చెల్లించువారి నుండి వచ్చిన ద్రవ్యములో గొప్పమొత్తములను బహు చిన్న సంస్థానములకుయివ్వవలెనని నేను కోరజాలను. ఈచిన్న సంస్థానములలో పేరుపడగిన పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు లేదు. నమ్మకమైన దివానులేదు అని సర్ ఫ్రాన్సిస్ వైలీగారు చెప్పిరి.

లాస్కీ ఉపన్యాసం

1 వ పేజీ తరువాయి

తారు. భారతీయులకు అధికార స్వాతంత్ర్యము లభించే టంతవరకు దేశదారిద్రము తొలగించుటకై వారు పూనుకొని పనిచేయలేరు.

పండిత నెహ్రూగారు చాలా దూరదృష్టిగలవారు. భవిష్యత్తును ఊహించుకోగల సమర్థులు. ప్రపంచ చరిత్రను బాగా అవగాహన చేసుకున్నారు. ప్రపంచ భవిష్యద్గతిని ఏరీతిగా ఉండబోవుచున్నదో గ్రహించి తదనుగుణంగా భారతదేశ కార్యక్రమాలను అమలు చరిస్తారు. భారతదేశ స్వాతంత్ర్యమును సాధింపవలసిన భారము తనదే యని నిర్ణయించుకున్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యము లభించి తీరాలి. అది అసాధ్యం. కనుక ఇప్పుడు బ్రిటిష్ వారు నిర్ధారణ చేయవలసిన అంశము ఒక్కటే. బ్రిటిష్‌వారు తమంతట తాము గౌరవంగా అట్టి భారతస్వాతంత్ర్యసిద్ధికి తోడ్పడి దానిని లభింపజేయగలరా? లేక అట్టి స్వాతంత్ర్యప్రాప్తికి ప్రతికూలులై ప్రతిఘటించెదరా? ఈ విషయమునే బ్రిటిష్‌వారు నిర్ణయించుకోవలసియున్నది.

భారతదేశమువంటి గొప్ప దేశమునకు స్వాతంత్ర్యము నొసంగి భారతజాతివంటి ప్రజానీకమునకు స్వేచ్ఛ నొసంగితి మనే గొప్ప ప్రతిష్ఠను ఆంగ్లేయులైన మనము సంపాదించుకోవాలి. అట్టి సుదినమునకు మన బ్రిటిష్ కార్మికపక్షము నిరీక్షింపవలసియున్నది. భారతదేశ స్వాతంత్ర్యసిద్ధికి సాధనోపాయములను బ్రిటిషువారు కల్పించెదరా లేదా? దానిని బట్టియే బ్రిటిషు కార్మికపక్ష ప్రభుత్వముయొక్క సత్సంకల్పములు ఎంతవరకు నిజమైనవో ఋజువు కావలసియున్నది. భారతదేశ వ్యవహారమే బ్రిటిషువారికి అగ్నిపరీక్షవంటిది.

హెరాల్డు లాస్కీగారు యీ విధంగా ఉపన్యసిస్తూ ఉంటే సభలో సమావేశమైన 600 మంది సభ్యులు సంతోషాతిశయంతో అనేక పర్యాయములు పెంకులెగిరిపోయేటట్లుగా హర్షధ్వనులు చేయడం మొదలుపెట్టారు. అప్పుడు లాస్కీగారు ఇంకా బిగ్గరగా గొంతెత్తి మైక్రోఫోను (శబ్దవిస్తరణి) వద్దకు వచ్చి యిలా అన్నారు:—

పసిఫిక్కు మహాసముద్ర ప్రాంతంలో అనగా జావాద్వీపము మున్నగు ప్రాంతాలలో తిరిగి సామ్రాజ్య నిరంకుశత్వాధికారమును నెలకొల్పుటకై బ్రిటిషుసేనలను, భారతీయపటాలములను ప్రయోగించి పోరాడుచుండుట చాలా శోచనీయము. రుష్టర అవమానం ఫ్రెంచి ఇండోచైనా రాజ్యచరిత్రను పరిశీలించి చూస్తే ఆ రాజ్యంలో ఫ్రెంచివారు సాగించిన అధికారమును గమనిస్తే తిరిగి వారి అధికారమును అక్కడ ప్రతిష్ఠించుటకై బ్రిటిషువారు తమ సేనలతో సాయపడుట న్యాయమే యని వాదించుటకు ఆధారావకాశము కించిత్తయినా కన్పించుటలేదు. జావా ద్వీపములో హాలెండు ప్రభుత్వమువారు చిరకాలం సాగించిన పరిపాలనమును బట్టి చూచిరప్పటికీ, అక్కడ తిరిగి దచ్చి ప్రభుత్వమును నెలకొల్పుటకై బ్రిటిషు సేనలన్నూ భారతీయ సేనలన్నూ పోరాడుట న్యాయమని సమర్థింపదగిన విషయం గాలేదు. ఆ ప్రాంతాలలో ప్రజాశాంతి భద్రతలను నెలకొల్పుటకై ఈ పోరాటమును విధిగా సాగించవలసి వచ్చినదనే ధర్మసన్నాలుచెప్పినందువల్ల లాభములేదు ఇంగ్లాండులోని ప్రజలు యీమాటలవల్ల మోసపోయేవారుకారు. ప్రజాశాంతి భద్రతల పేరుచెప్పి సాధారణ జనాన్ని పీడించినట్లుగా ఏ యితర విషయంలోను లోకంలో ప్రజాపీడనం జరగలేదు.

జరిగిన యుద్ధమంతా ప్రజాస్వాతంత్ర్యం కొరకున్నూ ప్రజాస్వామ్య ప్రభుత్వ ధర్మములను రక్షించుటకొరకున్నూ చేయబడెనని అన్నిపార్టీల నాయకులు అన్నారు. ఈమాటలకు రంగు భేదంతోగాని, జాతిభేదంతోగాని పనిలేదు. ప్రజాస్వాతంత్ర్యం అంటే అన్నిజాతుల ప్రజలకు స్వాతంత్ర్యం అని అర్థంగ కనుక, యీ పసిఫిక్కు మహా సముద్రప్రాంతాలలోని ప్రజలకు స్వాతంత్ర్యము నిచ్చుటకై మన తోడ్పాటు మనము చేయనియెడల, మనము ఆలాపనచేసే ప్రజాస్వాతంత్ర్య సూత్రము కొన్ని జాతులకు మాత్రమే పర్తించి మరికొన్ని జాతులకు వర్తించదని అర్థం. ఈవిధంగా ఆ ప్రజానీకములయెడల మనము ప్రవర్తించడంవల్ల మనమట్టుకు మనమే మాటతప్పిన వారమగుచున్నాము. లోకములోని ఆయా జాతులవారిని మంచి మాటలతో నమ్మించి మోసగించినవారమగుచున్నాము, మనము సాగించిన యుద్ధముయొక్క సత్సంకల్పములను నమ్మి రణరంగములకేగి ప్రాణము లర్పించినవారియెడల మనము ద్రోహముచేసినవారమగుచున్నాము. మనము చెప్పిన ధర్మ నిర్వచనములన్నియు కేవలము స్వప్నతుల్యములుగా అట్టి స్వప్నలీలలైన మిథ్యాభీష్టములకై మన యోధులను యుద్ధరంగములకు పంపి వారి ప్రాణాలను అక్కడ అర్పించవలసినదిగా కోరియుంటిమి. మనము పల్కిన కల్లమాటలకు వారు ప్రాణాలర్పించారు. ఆమాటల నిజానిజములను తేల్చవలసినది యీ తరమువారే.

తిరిగి భారతదేశములోని జెయిళ్ళను రాజకీయ ఖైదీలతో నింపేపక్షంలోను, సంపూర్ణమైన అయుధబలంలేని ఇండోనీషియులపై మనము తుపాకులు కాల్చి వారిని చంపినయెడలను, లేదా ఆధునిక ఆయుధాస్త్రములను కూడా వారిమీద ప్రయోగించే యెడలను, ఫ్రెంచి యిండోచైనాలో అనామియులు తమ భవిష్యన్నిధి తామే మూసుకొనుటకు తమకు స్వాతంత్ర్యమును ఆమోదించినట్లయితే, భారతదేశ స్వాతంత్ర్యమును సాధింపవలసిన భారము తనదే యని నిర్ణయించుకున్నారు.

కేంద్రఅసెంబ్లీ ఎన్నికలు

పోటీలేని విజయాలు

బొంబై, నవంబరు 14: కేంద్రఅసెంబ్లీ మొత్తం జనరల్ స్థానాలలో సగపాలును కాంగ్రెసు పార్టీకి గెలిచియున్నారని జాతీయకాంగ్రెసు కేంద్ర ఎన్నికబోర్డు కార్యదర్శి గావించిన ప్రకటన తెలుపుచున్నది.

ఆ ప్రకటనలో యిల్లా కలదు.

51 జనరల్ స్థానాలలో 25 స్థానాలను కాంగ్రెసు పోటీలేక గెలిచినది. వాణిజ్య సంఘాలు పరిశ్రమదార్లకుగల 4 స్థానాలలో మూడింటిని కాంగ్రెస్ పోటీలేక గెలిచెను. బెంగాల్ వాణిజ్య నియోజకవర్గంనుండి పోటీలేక ఎన్నికగాంచిన శ్రీ ఏ. యం. పోద్దార్‌గారుకూడా అసెంబ్లీలో కాంగ్రెస్ పక్షంతో తోడ్పడునట్లు ప్రకటించియున్నారు. మధ్యరాష్ట్రం బీరారు భూస్వాముల స్థానాన్నికూడా పోటీలేక కాంగ్రెస్ గెలిచింది.

నెహ్రూకుడా "పట్టాభి ఆశీస్సులు

చెన్నపురి, నవంబరు 15: డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు, నెహ్రూ పండితుని జన్మదినోత్సవ సందర్భంలో ఇల్లా చెప్పారు:—

"ఆయన పుట్టినరోజు పండుగలు మూడేళ్లు అహ్మద్‌నగర్ జెయిల్లో మేము కలిసి జరిపాము. ఫస్టు ఇండియన్ రిపబ్లిక్ ప్రెసిడెంటు కమ్మని ఒకసారి దీవించాను. ఉపనిషత్తులలో చెప్పినట్లు 116 ఏళ్లు బ్రతకవలసిందని మరోసారి ఆశీర్వదించాను. మనమలను మనమరాళ్లనూ త్వరలో ఎత్తుకోమని ఇంకోసారి ఆశీస్సులిచ్చాను. ఈసారి ఈ మూడూ కలిపిదీస్తువిన్నాను.

వ్యవహారాధికారం కావలెనని తమకుగల స్వల్పబలంతోనే ధిక్కారం చేయుచుండగా, వారిని మనము ఆణగద్రొక్కివేసే యెడలను, మహాసంగ్రామంలో మనము కల్లమాటలుపల్కి శ్రీరంగనీతులు చెప్పి మన యోధులను యుద్ధరంగాలకు పంపి వారి నక్కడ ఆహుతి చేశామని చెప్పవలసినదే. బ్రిటిషుప్రజలయెడలను బ్రిటిష్ ప్రజాస్వామ్య ప్రభుత్వము యెడలను యుద్ధకాలంలో మనము చేసిన ప్రమాణములను ప్రతిజ్ఞలను నెరవేర్చవలసియున్నదని మనము ఏ కార్మికపక్ష నాయకులను ప్రభుత్వాధికార ప్రతిష్ఠచేశామో వారిని నొక్కి అడుగుటకు మనకు హక్కు ఉన్నది.

జవహరిలాలు నెహ్రూవంటి నాయకులను జెయిళ్లలో పెట్టి బంధించడమే ఉత్తమమని తీర్మానించేటటువంటివారి చేతులలో ప్రభుత్వాధికారం ఉన్నంతకాలమూ, ఇటువంటి రాజకీయ సమస్యలు మనలను వెంటాడుతూనే ఉంటాయి. ఇంగ్లాండులోఉండే మన తరపున ఇండియాలో అధికారం చలాయిస్తున్నవారికి మనము స్పష్టంగా తెలియజేయాలి. బ్రిటిష్ ప్రభుత్వధోరణి మారిపోయిందని స్పష్టంగా తెలియబరచాలి.

ఇంగ్లాండులో కార్మికపక్షమే అధికార పదవులలోనికి వచ్చిందికాని, ప్రపంచములోని వివిధప్రాంతములందున్న బ్రిటిషు సామ్రాజ్య జేళాలలో వెనుకటి పాత బ్రిటిషు ప్రభుత్వపక్షమునకు చెందిన ప్రజాశేయ ప్రతికూలురగువారే ఇంకా అధికారం వహించియున్నారు. అట్టివారింకను ఇంగ్లండులోని కార్మికపక్ష ప్రభుత్వ వైఖరిని ప్రతిఘటిస్తున్నారు. ఇంగ్లాండులోని ప్రజలు కార్మికపక్షమువారికే ప్రభుత్వాధికారపదవులను సమర్పించారు. ఈ కార్మికపక్షమువారు తమ సిద్ధాంతములను అమలుపరుస్తారు. ఆవిషయమును బ్రిటిషుప్రజలే చూడగలరు. బ్రిటిషు కార్మికపక్షమువారు యీ పనిని నెరవేర్చలేక పోయినట్లయితే, మనము మన కార్మికసంఘ సభలలోను మన సహకార సంఘోద్యమములలోను వాదించి పోరాడి సమర్థించి సాధించిన దంతయును మన ప్రజాసామాన్యము సాగించిన మహోద్యమ మంతయును వ్యర్థమై నట్లే భావించాలి.

అత్యంత సమర్థమైన బలవత్తరమైన ప్రభుత్వ పీఠము మన కార్మిక పక్షము వారిదై యున్నది. ఇప్పుడైనను మన కార్మికపక్షము నిర్వచించిన ధర్మ సూత్రములను చేసిన ప్రతిజ్ఞలను ఆచరణ లోనికి తీసికొని రాలేక పోయినట్లయితే, మన సంకల్ప అభీష్టము లన్నియు అధోగతి పాలైనట్లే.

ప. గోదావరిజిల్లాలో తుపాను నష్టం

2,30,000 ఎకరాలకు నష్టమని అంచనా

